## ఇసినగర్ సొసైటీ అధ్యక్షులుగా బి.శ్రావణ్‌కుమార్ గౌడ్

**ప్రజాపక్షం/చర్లపల్లి :** కాలనీలోని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఇసి నగర్ హౌసింగ్ సొసైటీ నూతన అధ్య క్షులు బూడిద శ్రావణ్ కుమార్ గౌడ్ అన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఇసిఐఎల్ ఎంప్లాయిస్ కోఅపరేటివ్ సొసైటీకి నిర్వహించిన ఎన్నికల్లో డైరెక్టర్లుగా ఏడుగురు విజయం సాధించారు.నూతన అధ్యక్షులుగా శ్రావణ్ కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా పద్మిని, ప్రధాన కార్యదర్శిగా జగ్గరాజు, కోశాధికారిగా కె.ఇందిర, డైరెక్టర్లు ఎన్నికయ్యారు. నూతన సభ్యులచే ఎన్నికల అధికారి పమాణం చేయించారు.

# మహానగరి

## చిన్నారిపై అసభ్యకరంగా ప్రవర్తించిన యువకుడి అరెస్టు

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** చిన్నారిపై ఓ యువకుడు అసభ్యకరంగా ప్రవర్తించిన ఉదంతం జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం గత మంగళవారం జవహర్‌నగర్ ప్రాంతంలో నివసించే నాలుగేళ్ల బాలిక ఇంటి ముందు ఆడుకుంటూ ఉండగా సమీప ప్రాంతంలో ఉండే షేక్ ఉమర్(46) తనపై అసభ్యకరంగా ప్రవర్తించిన విషయాన్ని రోధిస్తూ చెప్పింది. ఈ మేరకు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుడిని అరెస్టు చేశామని ఇనస్పెక్టర్ తెలిపారు.



## ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా వార్తా కథనాలను ప్రచురించాలని కుత్బుల్లాపూర్ నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హన్మంత రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజాపక్షం తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం కాలమానాన్ని హన్మంత రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డిలు వేర్వేరుగా ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు కొలను రాజశేఖర్ రెడ్డి, నాయకులు మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## కీచక ప్రిన్సిపాల్‌ను అరెస్ట్ చేయాలి



**ప్రజాపక్షం/చర్లపల్లి :** కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని సదాశివ హై స్కూల్‌లో మంగళవారం పదవ తరగతి విద్యార్థి నుల పట్ల అసభ్యంగా ప్రవర్తిం చిన స్కూల్ ప్రిన్సిపాల్ నాగేం దర్‌రావుపై కేసు నమోదు చేసిన ఇంత వరకు అరెస్టు చేయకపోవడంతో విద్యార్థినుల తల్లిదండ్రులు న్యాయం కావాలంటూ స్కూల్ ముందు బైఠాయించారు. ప్రిన్సిపాల్‌ను అరెస్టు చేయ కపోవడంతో పలు అనుమానాలకు దారి తీస్తుందని తల్లిదండ్రులు ఆరోపిస్తు న్నారు. ప్రిన్స్‌పాల్‌పై కేసు చేసి న్యాయం చేయాలని కోరుతున్నారు.

### ప్రిన్సిపాల్‌ను అరెస్ట్ చేశాం : సిఐ అంజయ్య

విద్యార్థినీలపై అసభ్యంగా ప్రవర్తించిన సదాశివ స్కూల్ ప్రిన్సిపాల్‌పై మంగళవారం కేసు నమోదు చేసిన అరెస్టు చేయకపోవడం ఏమిటని సిఐ అంజయ్యను వివరణ అడగగా నిందితున్ని అరెస్టు చేసినట్లు తెలిపారు.

## రైతువేదికల పనితీరు భేష్

### రాజస్థాన్ వ్యవసాయ సెక్రటరీ ఐఎఎస్ రాజన్‌విశాల్



**ప్రజాపక్షం/శామీర్‌పేట:** శామీర్‌పేటలోని రైతు వేదికల పనితీరు సంతృప్తికరంగా ఉందని రాజస్థాన్ రాష్ట్ర వ్యవసాయ సెక్ర టరీ ఐఎఎస్ రాజన్ విశాల్ అన్నారు. బుధవారం శామీర్‌పేట మండలం అలియాబాద్‌లోని రైతువేదిక కార్యాల యాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. రైతు వేదికల ద్వారా రైతులకు అందిస్తున్న పలు రకాల సేవలపై ఎఒ రమేష్‌ను, వ్యవసాయాధికారులను అడిగి తెలుసుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్, రైతు లకు శిక్షణ కార్యక్ర మాలు, పంటలు సస్యరక్షణ చర్యలు, ప్రభుత్వం ద్వారా రైతులకు అందిస్తున్న పలు పథకాలు, పంట నమోదు, తదితర అంశాలను అడిగి తెలుసుకుని సంతృప్తి చెందారు. రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలం గాణ వ్యవసాయ కార్యా లయం డిడిఎ సింగారెడ్డి, ఎడిఎ వినోద్‌కుమార్, మేడ్చల్ ఎడిఎ వెంకట్రామ్‌రెడ్డి, ఎంఎఒ, ఎఇఒలు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/మేడ్చల్ జిల్లా ప్రతి నిధి :** తెలం గాణా రెవెన్యూ సర్వీ సెస్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా ప్రథ్వి, అసోసియేట్ అధ్యక్షు డిగా నవీన్‌రెడ్డి, ఉపాధ్యక్షు లుగా సునీల్, దుర్గా భవాని, శెర్నా ల్ నాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సైదిరెడ్డి, ఫారు క్, కార్యద ర్శులుగా చంద్రకళ, నవీన్, మహేందర్, అభిలాష్, సంయుక్త కార్యదర్శిగా బలరాం, వినయ్, రవి, విజయ కుమార్, కోశాధికారిగా శ్యామ్ సన్నాల్ కార్య వర్గసభ్యులుగా మహేందర్, విన య్, నరసింహ, రతన్‌రా జాలు నియ మితులయ్యారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్,రాములు, ప్రధాన కార్యదర్శిగా రమేష్, సెక్రటరీ జనరల్ పూల్‌సింగ్‌లు హాజరయ్యారు.

## విద్యార్థి యువజన సంఘాల ధర్నా

**ప్రజాపక్షం/కాప్రా :** విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన సదాశివ పాఠశాల ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకొని వెంటనే అరెస్టు చేయాలన్న డిమాండ్‌తో ఆ పాఠశాల ఎదుట పలు విద్యార్థి యువజన సంఘాల ఐక్య కార్యచరణ సమితి బుధవారం ధర్నా చేశారు. ధర్నాలో పాల్గొన్న ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర, జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివానంద్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి లింగం, ఎన్ఎస్‌యూఐ ఉప్పల్ అసెంబ్లీ అధ్యక్షుడు కిషోర్‌లు మాట్లాడారు. అనంతరం వారు కాప్రా మండల విద్యాశాఖాధికారి బాపురెడ్డికి ఈ మేరకు వనతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్వప్న, బిందు, తరుణ్, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** విద్యార్థి దశ నుండే చట్టాల పట్ల అవగాహనతో పాటు నేరస్తుల బారిన పడకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తెలియ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నేరేడ్‌మెట్ ఎస్సై శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ కాంతయ్యలు అన్నారు. సాయినాథపురంలోని రామకృష్ణా విద్యానికేతన్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. నిత్యావసరంగా మారిన మొబైల్ ఫోన్ల ద్వారా ఎలా ంటి సైబర్ నేరాలు జరుగుతున్నాయని, వాటి బారిన పడకుండా ఉండేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుం దన్న విషయాలపై ఆయన తెలియచేసారు. నేరస్తుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎలాంటి నేరాల బారిన పడినా, అనుమానం కల్గినా వెంటనే డయల్ 100కు కానీ సమీప పోలీస్ స్టేషన్ అధికారులను కానీ సంప్రదించాలని కోరారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల ద్వారా సోలర్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించా రు. జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ పాల్గొన్నారు. రాష్టంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కలెక్టర్ మా ట్లాడుతూ ప్రభుత్వ అదేశాల ప్రకరం మహిళలు ఆర్థిక సాధికారత సాధిచేస్తేనే ఎదుగులకు అవకాశాలు ఏర్పాడతయని అన్నారు.ఆర్థిక సహాయం కోసం బ్యాంక్ అధికారులతో సమన్వయం చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మండల తహసీల్దార్లకు అటవీ , ప్రభుత్వ భూములను గుర్తించి నివేదికలు సమర్పించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ శ్రీనివాస్ ,ఎస్సీ ఎలక్ట్రిసిటీ లీలావతి , అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ , గిరిజన సంక్షేమఅధికారి కమలకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నైపుణ్యాల ప్రదర్శనకు 'మెట్రో' వేదిక

### ముఖ్యమైన స్టేషన్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని వెల్లడించిన మెట్రో ఎండి.ఎన్‌విఎస్‌రెడ్డి




**ప్రజాపక్షం/హైదరాబాద్:** నిత్యం లక్షలాదిగా ప్రయాణించే మెట్రో రైల్ ఇప్పుడు ప్రయాణికులకు కొత్త అనుభూతిని అందించబోతోంది. ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారంగా మెట్రోను ఆశ్రయిస్తూ ప్రయాణిస్తున్న అనేక మందిలో వివిధ కళా, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో ఉన్న అభిరుచిని ప్రదర్శించుకునే గొప్ప అవకాశాన్నిఇవ్వనున్నది మెట్రో. ఇందుకు ఎంజిబిఎస్ వంటి కొన్ని విశాలమైన స్టేషన్లలో తమ నైపుణ్యాలను ప్రదర్శించుకునేందుకు తగిన స్థలం కేటాయించనున్నట్లు హెచ్ఎంఆర్ఎల్, హెచ్ఏఎంఎల్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డి వెల్లడించారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఎల్ అండ్ టీ మెట్రో, హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థలు 'మి టైం ఆన్ మెట్రో' పేరుతో మూడు రోజుల వినూత్న ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఈ మెట్రో పండుగను జెబిఎస్ మెట్రో స్టేషన్ లో హెచ్ఎంఆర్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డి, ఎల్ అండ్ టీ మెట్రో రైల్ హైదరాబాద్ ఎండి, సిఇఒ కెవిబి రెడ్డి ఈ రోజు ప్రారంభించారు. మెట్రో అం కేవలం కాంక్రీట్, గోడల నిర్మాణాలతో కూడిన ఒక రవాణా వ్యవస్థ మాత్రమే కాదని, ఇది హైదరాబాద్ జనజీవితాలతో ముడిపడి ఉన్న ఆత్మ వంటిదని ఎన్‌విఎస్ రెడ్డి తెలిపారు.

**కొత్త కారిడార్లకు మెగా జంక్షన్:** ఫేజ్ 2 పార్ట్ 'బి' లోని ప్రతిపాదిత జేబీఎస్ శామీర్ పేట్(22 కి.మీ), ప్యారడైజ్ మేడ్చల్ (23 కి.మీ) మార్గాలకు ఉమ్మడిగా ఒక మెగా జంక్షన్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచనల మేరకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఎన్‌విఎస్ రెడ్డి తెలిపారు. రెండవ దశ పార్ట్ 'ఏ' అయిదు కారిడార్లకు సంబంధించి ఇప్పటికే కేంద్రానికి పంపిన డిపిఆర్ లను త్వరలో ఆమోదింపజేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆ అనుమతులు రాగానే ఆ పనులు త్వరితగతిన ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. ఈ లోగా పాతనగరంలో భూసేకరణ చేస్తూనే, రోడ్డు విస్తరణకు, మెట్రో నిర్మాణానికి కూల్చివేతల పనులు త్వరలోనే చేపట్టనున్నట్లు ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. 'మి టైం ఆన్ మెట్రో' ప్రచారంలో భాగంగా ల ఘు చిత్రాలను, నృత్యాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. అలాగే సంక్రాంతి సంబురాలు, ఈ ప్రచార కార్యక్రమం ప్రతిబింబించేలా రూపొందించిన మెట్రో రైలుని ఎన్‌విఎస్ రెడ్డి, కెవిబి రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

## ఇంజనీరింగ్ విద్యపై అంతర్జాతీయ సదస్సు

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి విఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యపై అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఇంజనీరింగ్ విద్య రూపాంతరణ ఇతి వృత్తంగా ఉత్పాదక యంత్రమేధ తరంలో ఇంజనీరింగ్ విద్యలో అవసరమైన సమూలమైన మార్పులు కేంద్రంగా మూడు రోజుల పాటు ఈ అంతర్జాతీయ సదస్సు జరుగనుంది. విఎన్ఆర్ విజెఐఈటి సహా విజ్ఞాన్ జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సంస్థలతో పాటు ఇండో యూనివర్సల్ కొలాబిరేషన్ ఫర్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ సంస్థ సహకారంతో నిర్వహించిన ఈ సదస్సులో ఎబిఈటి (యూఎస్ఏ) సిఇఓ డాక్టర్ మైఖేల్ మిలిగన్, ఐయూసిఈఈ వ్యవస్థాపకులు ఆచార్య డాక్టర్ కృష్ణ వేదులతో పాటు యూఎస్ఏ, ఆస్ట్రేలియా, ఆస్ట్రియా, ఫిన్‌లాండ్, పోర్చుగల్ తదితర దేశాల నుండి, భారత దేశంలోని పలు రాష్ట్రాల నుండి విద్యావేత్తలు, పరిశ్రమల నిపుణులు పాల్గొన్నారు. ఈ సదస్సులో ఐయూసి ఈఈ వార్షిక విద్యార్థి సమితి ఐఎస్ఎఫ్ 2025 పేరిట పలు రాష్ట్రాల విద్యార్థుల డిజైన్ థింకింగ్, ఇంజనీరింగ్ ప్రాజెక్టుల ప్రదర్శనతో సహా విద్యార్థులు, అధ్యాపకులకు ప్రత్యేక కార్యశాలలు కూడా నిర్వహించారు. కార్యక్రమంలో విఎన్ఆర్ విజెఐఈటి డీన్ ఆచార్య డాక్టర్ వై.పద్మశాయి, సంచాలకులు డాక్టర్ బి.చెన్నకేశవరావు, ప్రధానాధ్యాపకులు డాక్టర్ సిడి నాయుడు, విజెఐఎం సంచాలకులు డాక్టర్ భరత్ భూషన్ సింగ్, విజ్ఞాన్ జ్యోతి సంస్థల పురోగమన సంచాలకులు డాక్టర్ కోడె సంధ్య, పూర్వాధ్యక్షులు డాక్టర్ డిఎన్ రావు తదితరులు పాల్గొన్నారు.




## టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో తనిఖీలు

### గంజాయి విలువ రూ.7.50లక్షలు స్వాధీనం



**ప్రజాపక్షం/తాండూరు** తాండూరు రైల్వే స్టేషన్‌లో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు చేసిన తనిఖీలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి వద్ద 30కిలోల గంజాయి స్వాదినం చేసుకున్నారు. రైలు మార్గంలో కలోల కొద్ది గంజాయిని గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్న గంజాయి బస్తాలను ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పట్టు కున్నారు.ఈ ఘటన మంగళవారం తాండూరు రైల్వే స్టేషన్‌లో జరిగిం దని ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు వెల్లడించారు. ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెం ట్ డైరక్టర్ బీబీ కమలహాసన్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరిండెంట్ విజయ భాస్క ర్‌రెడ్డి ఆదేశాల మేరకు విశ్వాస నీయ సమాచారం మేరకు వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ బృందం శ్రీనివాస్‌రెడ్డి, ప్రమ్‌కుమార్‌రెడ్డిల నేతృత్వంలో తాండూరు రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేపట్టారు. అయితే తాండూరు మీదుగా వెళ్లె కోణార్క్ ఎక్స్‌ప్రెస్ లో వచ్చిన ఒరిసా రాష్ట్రానికి చెందిన శిబిరామ్ స్వాన్ అనే వ్యక్తి అనుమానస్పదంగా కనిపించడంతో అతని వద్ద ఉన్న బ్యాగులను సోదా చేశారు. అతని బ్యాగ్‌లో 12కిలోల ఎం డు గంజాయి మరో బ్యాగులో 18కిలోల గంజాయిని గుర్తించారు. అతని30కిలోల గంజాయిలభించిందని,సుమారురూ.7.50లక్షల ఉంటుందని పోలీసులు తెలిపారు. పట్టుబడిన వ్యక్తిని విచారించగా కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో తీసుకవచ్చనట్లు తెలిపాడని వెల్లడించారు. ఈ మేరకు ఆ వ్యక్తిపై కేసునమోదు చేసినట్లు తెలిపారు. గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరక్టర్ బిబి కమలహాసన్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరిడెంట్ విజయభాస్కర్‌రెడ్డిలు అభినందించారు.

## ప్రజల పక్షాన నిలబడేది 'ప్రజాపక్షం'

### క్యాలెండర్ ఆవిష్కరించిన తాండూరు ఎంఎల్‌ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి




**ప్రజాపక్షం/తాండూరు :** ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజా సమస్యలపై వెలుకి తీస్తూ ప్రజల పక్షాన నిలబడేది ప్రజాపక్షం మని తాండూరు ఎంఎల్‌ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. బుదవారం తాండూరులోని గౌతమి మాడల్ స్కూల్‌లో 2025నూతన సంవత్సర నూతన క్యాలెండర్‌ను ఎంఎల్‌ఎ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారథిగా నిలుస్తున్న పత్రిక ప్రజాపక్షమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవిదంర్‌గౌడ్, తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పటోళ బాల్‌రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళీగౌడ్, కోట్‌పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి, అజయ్ ప్రసాద్, గౌతమి మాడల్ స్కూల్ కరస్పాండెంట్ మహిపాల్‌రెడ్డి, నాయకులు ఉత్తమ్‌చంద్, ప్రజాపక్షం తాండూరు ఇంచార్జీ రాంచందర్, పెద్దేముల్, బషీరాబాద్ మండలాల రిపోర్టర్‌లు మోహన్‌రెడ్డి, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి
### అట్టహాసంగా ప్రారంభమైన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు
### తాండూరు ఎంఎల్‌ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి

**ప్రజాపక్షం/తాండూరు :** తాండూరు పట్టణంలో ఎంఎల్‌ఎ బిఎంఆర్ కప్ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభించారు. బుధవారం తాండూరు పట్టణ శివారులోని గౌతమి మాడల్ స్కూల్‌లో నిర్వహించిన ఎంఎల్‌ఎ బిఎంఆర్ కప్ క్రీడా పోటీలను ఎంఎల్‌ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా ఎంఎల్‌ఎ క్రీడా జ్యోతిని వెలగించి క్రీడాకారులతో గౌరవ వందనన్నా స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని , గ్రామీణ ప్రాంతల్లో ఉన్న విద్యార్థుల ప్రతిభను గుర్తించాలనే ముఖ్యఉద్దేశంతో నియోజకవర్గ పరిధిలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను ఓకే వేదికపై తీసుక రావడం జరిగిందన్నారు. తాండూరు నియోజకవర్గ పరిధి మారుమూల ప్రాంతంలోని క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడానికే నియోజకవర్గ స్థాయి బిఎంఆర్ కప్ 2025ను నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. అనంతరం క్రీడాకారులలో పరిచయం చేసుకని టాస్ వేసి పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ బాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్, కోట్‌పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, అజయ్ ప్రసాద్, గౌతమి మాడల్ స్కూల్ కరస్పాండెంట్ మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎబ్లాక ప్రసిడెంట్ లొంక నర్సిములు, కౌన్సిలర్‌లు ప్రభాకర్‌గౌడ్, నీరాజబాల్‌రెడ్డి, విజయదేవి, మహిల అధ్యక్షరాలు శోభరాణి,అక్బర్‌బాబ, పార్టీ సీనియర్ నాయకులు ఉత్తమ్‌చంద్, ఎంఇఒలు వెంకటయ్యగౌడ్, వ్యాయమ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.



## విద్యుదాఘాతంతో చెరుకు తోట దగ్ధం

### రూ.1.50వేలు నష్టపోయిన రైతు
### రైతును ప్రభుత్వం ఆదుకోవాలని
### అభ్యర్థన : గ్రామ నేత మల్లప్ప

**ప్రజాపక్షం/పెద్దేముల్ :** కోతకు వచ్చిన చెరుకు పంట విద్యాఘాతంతో దగ్ధమైన ఘటన పెద్దేముల్ మండల పరిధి బండమీదిపల్లిలో చోటు చేసుకుంది. బాధిత రైతు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బండమీదిపల్లి గ్రామానికి చెందిన రైతు బత్తేలి బాలప్పకు సర్వనెంబర్ 66/1/3లోని సుమారు రెండు ఎకరాల భూమిలో చెరుకు పంటను సాగు చేస్తున్నారు. చేతికి వచ్చిన చెరుకు పంట విద్యత్ షాక్‌సర్క్యూట్‌తో చెరుకుతోటకు మంటలు అంటుకొని పూర్తిగా కాలి పోయింది. మధ్యహ్నం సమయం కావడంతో దగ్ధమవుతున్న చెరుకు పంటను ఆర్పడానికి వీలు కాలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చినప్పటికి లాభం లేకుండా పోయింది, అప్పటికే జగాల్సిన నష్టం జరిగిందని రైతులు లబోదిబోమంటూ రోధించారు. సుమారు రైతుకు రూ.1.50వేల వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు బాలప్ప కోరుతున్నారు. ఈ మేరకు పెద్దేముల్ తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



### పంట నష్ట పరిహారం అందించాలి

విద్యుత్ షాక్‌తో చెరుకు పంట కాలిపోయిన రైతును ప్రభుత్వం ఆదువాలని, బండమీదిపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌరి మల్లప్ప డిమాండ్ చేశారు. రైతుకు నష్టపరిహారం అందించాలని కోరారు. చేతికి వచ్చిన పంట కాలిపోవడం బాధకరమని విచారం వ్యక్తం చేశారు.

## భూ సమస్య పరిష్కరించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి డిజి సాయిలుగౌడ్



**ప్రజాపక్షం/ శామీర్‌పేట:** ధరణిలో తప్పుగా నమోదైన భూమి వివరాలను వెంటనే విచారించి సరిచేయాలని మూడు చింతలపల్లి మండల తహశీల్దార్ వెంకటనర్సిం హారెడ్డికి వినతిపత్రం సమర్పించామని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ అన్నారు. బుధవారం మూడుచింతలపల్లి మండల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 16లో ఉన్న 2.30 గుం టల వ్యవసాయ భూమి గూదె బిక్షపతి తండ్రి గూదె సత్తయ్యల పేరుపై ఉన్న భూమి ధరణిలో పొరపాటున తన తమ్ముడు గూదె మల్లేష్‌పై నమోదైందని తెలిపారు. మొత్తం విస్తీర్ణం 5 ఎకరాలు ఉండగా ఇద్దరికి 2.20 గుంటల చొప్పున కేటా యించాల్సి ఉండగా మొత్తం ఎకరాలు ఒకరిపై నమోదు అయ్యిందని చెప్పారు. దీంతో రైతుకు రైతుబంధు రావడం లేదని చెప్పారు. ఈ విషయమై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి డిజి నరేంద్రప్రసాద్ ఉన్నారు.

**నేడు అమరజీవులు కామ్రేడ్స్‌కు సంతాప సభ :** నేడు ఉదయం 10.30 గంటలకు సిపిఐ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని బషీరాబాగ్ ప్రెస్ క్లబ్‌లో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ బాలమల్లేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోటు ప్రసాద్, రాష్ట్ర పార్టీ కార్యాలయం కార్యదర్శి రామచంద్రారావులకు సంతాప సభ కార్యాక్రమం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని పార్టీ శ్రేణులను డిజి కోరారు.

## సొసైటీ దశదిశ మార్చిన చైర్మన్

### - రూ. 94.25 లక్షలతో వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ప్రారంభించిన ఎంఎల్‌ఎ మల్లారెడ్డి



**ప్రజాపక్షం/శామీర్‌పేట:** శామీర్‌పేట వ్యవసాయ సహకార సంఘం దశదిశ మార్చిన ఘనత డిసిఎంఎస్ వైస్ చైర్మన్ డాక్టర్ మధుకర్‌రెడ్డికి దక్కుతుందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎంఎల్‌ఎ చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్‌లో నాబార్డు నిధులు రూ. 94.25 లక్షలతో నూతనంగా నిర్మించిన వ్యవసాయ సహకార సంఘాన్ని ఎంఎల్‌ఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో వ్యవసాయ సహకార సంఘాలు ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులో సేవలు అందించామని, సుమారు రూ.2 కోట్లతో శామీర్‌పేటలో దుకాణాల సముదాయాన్ని ఏర్పాటు చేశామన్నారు డిసిసిబి చైర్మన్ సత్తయ్య మాట్లాడుతూ రైతులకు హౌసింగ్ లోన్‌ల కింద ఇళ్లు కట్టుకోవడానికి రూ.75 లక్షలు ఇస్తామని, అలాగే మార్టిగేజ్ లోన్‌కింద రూ. 35 లక్షలు, ఇతర దేశాల్లో చదువుకునే విద్యార్థులకు రూ. 20 లక్షలు, భూమి కొనుగోలుకు సైతం డబ్బులు ఇస్తామని చెప్పారు. డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహాయాదవ్, డిసిఎంఎస్ రంగారెడ్డి చైర్మన్ కృష్ణారెడ్డి, హెచ్‌డిసిసి చైర్మన్ బాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్య, సిఈవో నర్సింలు, డైరక్టర్‌లు, మాజీ సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్, పీర్జాదిగూడలో హైడ్రా కమిషనర్ పర్యటన

### పలు ఫిర్యాదులపై పరిశీలన
### కూల్చివేతపై చర్చలు...అక్రమార్కుల గుండెల్లో గుబులు



**ప్రజాపక్షం/బోడుప్పల్ :** చెరువుల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా మరోసారి దృష్టి పెట్టింది. తక్షణమే వాటిని తొలగించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఈ మేరకు మేడిపల్లి మండల పరిధిలోని పరిధిలోని పీర్జాదిగూడ,బోడుప్పల్ జంట కార్పొరేషన్‌లలో కబ్జాలపై పలు ఫిర్యాదు రావడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆధ్వర్యంలో స్థానిక అధికారులతో కలిసి పర్యటించారు. దీంతో అక్రమాల అక్రమార్కుల గుండెల్లో గుబులు పట్టుకుంది. ఏమి కూల్చివేస్తారోనని స్థానికంగా చర్చించుకుంటున్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచర్ల చింతల చెరువు వద్ద సర్వే నంబర్ 57 కొత్త కిషోర్ గౌడ్, కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివశంకర్‌లు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు చేసిన ఫిర్యాదుపై చింతల చెరువు పరిసరాలను, బఫర్ జోన్‌లను వారు పరిశీలించారు. కొత్త నిర్మాణాలు పెద్దగా ఉండటంతో పాటు, నిర్మాణంలో ఉన్న కట్టడాల ఫొటోలను తీసు కున్నారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ వెస్ట్ కామల నగర్ లోని సర్వే నంబర్40లో 1000 గజాల పార్క్ స్థలం కబ్జాకు గురి అయ్యిందని సహజ యోగ ఆశ్రమం వారు ఫిర్యాదు చేయడంతో సంబంధిత అధికారులతో పర్యటించి వివరాలు సేకరిం చారు. మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మేడిపల్లి తహసీల్దార్ హాసీనా, బోడుప్పల్, పీర్జాదిగూడ టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇరిగేషన్ ఏఈ పరమేష్, ఆర్ఐలు రాకేష్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ఐ. కె.అరుణ్ కుమార్



**ప్రజాపక్షం/నవాబుపేట్ :** సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డయల్100పై అవగాహన కలిగి ఉం డాలని ఎస్సై కే.అరుణ్ కుమార్ అన్నారు. నవాబుపేట మండల కేంద్ర లోని జెడ్పిహెచ్ఎస్ పాఠ శాలలో బుధవారం ఎస్సై కే.అరుణ్ కుమార్ సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డయల్100పై అవగా హన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఏదైనా సమస్య వస్తే, వెంటనే డయల్100కు కాల్ చేయాలన్నారు. ఆయన మాట్లాడుతూ, అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే, మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. ఎఎస్ఐ మురళీధర్, పిఎస్ఐ శ్వేత, జమిందార్ నరసింహారెడ్డి, పోలీస్ సిబ్బంది, ఎంఇఒ అబ్దుల్ రెహమాన్, ప్రధానోపాధ్యాయులు మల్లేశం, ఉపాధ్యా యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

